# WORLD SUCIDE PREVENTION DAY

# (10.09.2023)

World Suicide Prevention Day is observed annually on September 10th to raise awareness about suicide prevention and promote worldwide commitment and action to prevent suicides. To observe this day, NSS and Old Students Association of KBN College organized an awareness program 10$^{th}$ September, 2023 by Dr. RK Ayodhya, Renowned psychiatrist, Vijayawada. Dr. RK Ayodhya emphasized the immense value of human life and underscored that suicide is never a viable solution to any problem. He further highlighted the growing prevalence of psychological pressures worldwide, leading to a concerning number of suicides occurring every hour. Feelings of worthlessness, pessimism, and the perception of having no one to turn to are factors that can contribute to this tragic outcome. Dr. Ayodhya pointed out that individuals who experience such emotions may resort to suicide as they feel overwhelmed by the pressure. He also noted that, annually, one and a half million people in the country attempt suicide but often lack the determination to go through with it. He urged individuals facing challenges to summon the courage to confront their problems and move forward with hope, emphasizing that such resilience can lead to significant accomplishments.

During the meeting, Dr. V Narayana Rao, the College Principal, who presided over the gathering, lamented the toll that such actions take, not only on the lives of young people but also on the anguish they inflict upon their families. He stressed that it is imperative to discourage suicide and instead seek alternative ways to cope with stress. Dr. Rao underscored the immense potential within the youth and encouraged them to harness it to propel themselves forward.

The program was supervised by Vice Principal Dr. M. Venkateswara Rao, Junior College In-charge Principal Dr. T. Bhagyakumar, and NSS Unit Program Officers Sri V. Seshagiri Rao, Sri D. Pawankumar, and Sri N. Sambasivarao.







## PAPER CLIPPINGS



ఆంధ్రప్రభ

# జీవితం విలువైనది

- ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం
- డాక్టర్ ఆర్‌కే అయోధ్య

వన్‌టౌన్, సెప్టెంబర్ 10 (ప్రభన్యూస్): మానవ జీవితం చాలా విలువైనదని, ఏ సమస్యకు ఆత్మహత్యలు పరిష్కారం కాదని ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఆర్.కే.అయోధ్య అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాలు, కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహనా సదస్సును ఆ కళాశాల సెమినార్ హాల్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ఆర్.కే. అయోధ్య మాట్లాడుతూ ప్రపంచ వ్యాపితంగా ఇటీవల మానసిక ఒత్తిడులు అధికమయ్యాయన్నారు. ప్రతి గంటకు పదులు సంఖ్యలో ఆత్మహత్యలకు పాల్పడుతు న్నారన్నారు. తాము పనికిరాము అనే భావనతో ఉన్నవారు, నిరాశవాదం, నాకు ఎవరూ సాయం చేయరూ...? అనే భావనలతో ఉన్నవారు ఆ ఒత్తిడిని ఎదుర్కొనలేక ఆత్మహత్యలకు పాల్పడు తున్నారని చెప్పారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయ ణరావు మాట్లాడుతూ యువత ఈ విధమైన చర్యల ద్వారా వారు తమ వ్యక్తిగత జీవితాన్ని బలి చేసుకోవటమే కాకుండా కుటుంబానికి తీరని వ్యధను మిగుల్చుతున్నార న్నారు. ఒత్తిడిని అధిగమించేందుకు ఇతర మార్గాలను అన్వేషించాలే తప్పా ఆత్మహత్యకు పాల్పడవద్దని సూచించారు. యువతలో ఎంతో గొప్ప శక్తియుక్తులు ఉన్నాయన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వర రావు, భాగ్యకుమార్, ఎన్ఎస్ఎస్ యూనిట్ పీవోలు వీ శేషగిరిరావు, ఎస్ సాంబశివ రావు, డీ పవన్‌కుమార్‌లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మానసిక వైద్యనిపుణులు డాక్టర్ ఆర్.కె. అయోధ్య

11/09/2023 | Vijayawada | Page : 11
Source : https://epaper.prabhanews.com/



సాక్షి

# సమస్యకు.. చావు పరిష్కారం కాదు

మాట్లాడుతున్న డాక్టర్ ఆర్కే అయోధ్య

హాజరైన విద్యార్థులు

డాక్టర్ ఆర్‌కే అయోధ్య

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ఏ సమస్యకూ ఆత్మహత్య చేసుకోవాలనుకోవడం పరిష్కారం కాదని మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ ఆర్‌కే అయోధ్య అన్నారు. కేబీఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఆత్మహత్యల నివారణ దినోత్సవం పురస్కరించుకొని అవగాహన సదస్సును ఆ కళాశాల సెమినార్ హాల్లో ఆదివారం నిర్వహించారు. డాక్టర్ ఆర్‌కే అయోధ్య మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఇటీవల మానసిక ఒత్తిడులు అధికమయ్యాయన్నారు. ప్రతి గంటకు పదుల సంఖ్యలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తాము పనికిరాం అనే భావనతో ఉన్నవారు, నిరాశావాదం, నాకు ఎవరూ సాయం చేయరూ...? అనే భావనలతో ఉన్నవారు ఆ ఒత్తిడిని ఎదుర్కొనలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని చెప్పారు. ఏటా దేశంలో లక్షన్నర మంది ఆత్మహత్యలకు గురై అర్ధాంతరంగా తనువు చాలిస్తున్నారని తెలిపారు. ఆత్మహత్యలు చేసుకోవటానికి కూడా చాలా ధైర్యం కావాలన్నారు. ఆ ధైర్యాన్ని సమస్యలను ఎదుర్కోవడానికి ఉపయోగించి ఆశతో ముందడుగు వేస్తే మంచి విజయాలు సొంతమవుతాయని వివరించారు. మానసిక సమస్యలు, కారణాలు, ఆత్మహత్యలు తదితర సమస్యలకు సంబంధించి వైద్య పరిభాషలో పలు శాస్త్రీయ పేర్లు ఉన్నా యువత ఎక్కువగా ఈ సమస్యలకు గురవుతున్న విషయాలను సర్వేలు తెలియజేస్తున్నాయని తెలిపారు. డిజిటల్ ఎడిక్షన్ సమస్యలు ఇటీవల అధికమయ్యాయన్నారు. ఎంతో కోల్పోయామనే భావనను చుట్టుపక్కల వ్యక్తుల వద్ద వ్యక్తం చేస్తారని తెలిపారు. అటువంటి వ్యక్తులు తారసపడినప్పుడు వారికి ఆత్మస్థైర్యాన్ని కలిగించాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ యువత ఇలాంటి చర్యల ద్వారా వారు తమ వ్యక్తిగత జీవితాన్ని బలి చేసుకోవటమే కాకుండా కుటుంబానికి తీరని వ్యథను మిగుల్చుతున్నారన్నారు. ఒత్తిడిని అధిగమించడానికి ఇతర మార్గాలను అన్వేషించాలుగానీ ఆత్మహత్యకు పాల్పడవద్దని సూచించారు. యువతలో గొప్ప శక్తి యుక్తులు ఉన్నాయని, వాటిని వినియోగించుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ టి.భాగ్యకుమార్, ఎన్ఎస్ఎస్ యూనిట్ పీవో వీఎస్‌రావు స్వాగతం పలకగా, మరో పీవో ఎన్.సాంబశివరావు వందన సమర్పణ చేశారు.

11/09/2023 | Vijayawada(Vijayawada West) | Page : 9
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

# సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం కాదు






మాట్లాడుతున్న డాక్టర్ ఆర్.కె.అయోధ్య, వేదికపై ప్రిన్సిపల్ నారాయణరావు తదితరులు. హాజరైన విద్యార్థులు

**చిట్టినగర్, న్యూస్‌టుడే :** మానవ జీవితం చాలా విలువైందని, సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం కాదని ప్రముఖ మానసిక వైద్యనిపుణులు డాక్టర్ ఆర్.కె.అయోధ్య అన్నారు. కొత్తపేట, కేబీఎన్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన సదస్సు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఇటీవల మానసిక ఒత్తిళ్లు అధికమయ్యాయని అన్నారు. ప్రతి గంటకు పదుల సంఖ్యలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఎందుకు పనికిరామనే భావనతో నిరాశవాదంతో ఒత్తిడిని ఎదుర్కోలేక బలవన్మరణాలకు పాల్పడుతున్నారని చెప్పారు. ఆత్మస్థైర్యంతో సమస్యలను ఎదుర్కొంటే జీవితంలో మంచి అవకాశాలను సొంతం చేసుకోవచ్చన్నారు. కళాశాల ప్రిన్సిపల్ వి.నారాయణరావు మాట్లాడుతూ ఒత్తిడిని అధిగమించేందుకు ఇతర మార్గాలను అన్వేషించాలే తప్ప ఆత్మహత్యకు పాల్పడవద్దన్నారు. వైస్ ప్రిన్సిపల్ ఎం.వెంకటేశ్వరరావు, జూనియర్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ భాగ్యకుమార్, ఎన్ఎస్ఎస్ అధికారి ఎన్.సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

Date : 11/09/2023 EditionName : ANDHRA PRADESH( AMARAVATI NTR ) PageNo : 06

ABN
ఆంధ్రజ్యోతి

# సమస్యలకు ఆత్మహత్యలు పరిష్కారం కాదు

**వన్‌టౌన్, సెప్టెంబరు 10:** సమస్యలకు ఆత్మహత్యలు పరిష్కారం కాదని మానసిక వైద్యుడు ఆర్కే అయోధ్య అన్నారు. కేబీఎన్ కళాశాల, ఎన్ఎస్ఎస్, కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మానసిక ఒత్తిళ్లు అధికం కావడంతో ప్రపంచవ్యాప్తంగా గంటకు పదుల ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నారు. ఎందుకూ పనికిరామనే నిరాశ, ఎవరూ సాయం చేయరనే భావనలతో ఉన్న వారంతా ఒత్తిళ్లను ఎదుర్కోలేక ఆత్మహత్యకు పాల్పడుతున్నారన్నారు. ఆత్మహత్య చేసుకోవడానికి ధైర్యం ఉండాలని, సమస్యలను ఎదుర్కొనేందుకు దానిని వినియోగించాలని సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్ టి.భాగ్యకుమార్, ఎస్ఎస్ఎస్ యూనిట్ ప్రాజెక్టు అధికారులు వి.శేషగిరిరావు, ఎన్.సాంబశివరావు, పవన్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

# ప్రపంచ ఆత్మహత్యల నివారణపై సదస్సు




మాట్లాడుతున్న మానిసక వైద్య నిపుణులు ఆర్.కె. అయోధ్య

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** మానవ జీవితం చాలా విలువైనదని, ఏ సమస్యకు ఆత్మహత్యలు పరిష్కారం కాదని ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఆర్.కె.అయోధ్య అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాలు, కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఆత్మహత్యల నివారణా దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహనా సదస్సును ఆ కళాశాల సెమినార్ హాల్లో ఆదివారం నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హజరైన డాక్టర్ ఆర్.కే. అయోధ్య మాట్లాడుతూ ప్రపంచవ్యాపితంగా ఇటీవల మానసిక ఒత్తిడులు అధికమయ్యాయన్నారు. ప్రతి గంటకు పదులు సంఖ్యలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. తాము పనికిరాము అనే భావనతో ఉన్నవారు, నిరాశవాదం, నాకు ఎవరూ సాయం చేయరూ...? అనే భావనలతో ఉన్నవారు ఆ ఒత్తిడిని ఎదుర్కొనలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని చెప్పారు. ప్రతి ఏడాది దేశంలో లక్షన్నర మంది ఆత్మహత్యలకు గురై అర్ధాంతరంగా తనువు చాలిస్తున్నారన్నారు. ఆత్మహత్యలు చేసుకోవటానికి కూడా ధైర్యం కావాలన్నారు. ఆధైర్యాన్ని సమస్యలను ఎదుర్కోవటానికి ఉపయోగించి ఆశతో ముందడుగు వేస్తే మంచి విజయాలు సొంతమవుతాయన్నారు. యువతలో ఎంతో గొప్ప శక్తియుక్తులు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, జూనియర్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ టీ భాగ్యకుమార్, ఎన్ఎస్ఎస్ యూనిట్ పీవోలు వీ శేషగిరిరావు, ఎన్ సాంబశివరావు, డీ పవన్‌కుమార్‌లు కార్యక్రమాన్ని నిర్వహించారు.

# సమస్యకు.. చావు పరిష్కారం కాదు

## డాక్టర్ ఆర్‌కే అయోధ్య

**వన్‌టౌన్(విజయవాడపశ్చిమ):** ఏ సమస్యకూ ఆత్మహత్య చేసుకోవాలనుకోవడం పరిష్కారం కాదని మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ ఆర్‌కే అయోధ్య అన్నారు. కేబీఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఆత్మహత్యల నివారణ దినోత్సవం పురస్కరించుకొని అవగాహన సదస్సును ఆ కళాశాల సెమినార్ హాల్లో ఆదివారం నిర్వహించారు. డాక్టర్ ఆర్‌కే అయోధ్య మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఇటీవల మానసిక ఒత్తిడులు అధికమయ్యాయన్నారు. ప్రతి గంటకు పదుల సంఖ్యలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తాము పనికిరాం అనే భావనతో ఉన్నవారు, నిరాశావాదం, నాకు ఎవరూ సాయం చేయరూ...? అనే భావనలతో ఉన్నవారు ఆ ఒత్తిడిని ఎదుర్కొనలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని చెప్పారు. ఏటా దేశంలో లక్షన్నర మంది ఆత్మహత్యలకు గురై అర్థాంతరంగా తనువు చాలిస్తున్నారని తెలిపారు. ఆత్మహత్యలు చేసుకోవటానికి కూడా చాలా ధైర్యం కావాలన్నారు. ఆ ధైర్యాన్ని సమస్యలను ఎదుర్కోవడానికి ఉపయోగించి ఆశతో ముందడుగు వేస్తే మంచి విజయాలు సొంతమవుతాయని వివరించారు. మానసిక సమస్యలు, కారణాలు, ఆత్మహత్యలు తదితర సమస్యలకు సంబంధించి వైద్య పరిభాషలో పలు శాస్త్రీయ పేర్లు ఉన్నా యువత ఎక్కువగా ఈ సమస్యలకు గురవుతున్న విషయాలను సర్వేలు తెలియజేస్తున్నాయని తెలిపారు. డిజిటల్ ఎడక్షన్ సమస్యలు ఇటీవల అధికమయ్యాయన్నారు. ఎంతో కోల్పోయామనే భావనను చుట్టుపక్కల వ్యక్తుల వద్ద వ్యక్తం చేస్తారని తెలిపారు. అటువంటి వ్యక్తులు తారసపడినప్పుడు వారికి ఆత్మస్థైర్యాన్ని కలిగించాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ యువత ఇలాంటి చర్యల ద్వారా వారు తమ వ్యక్తిగత జీవితాన్ని బలి చేసుకోవటమే కాకుండా కుటుంబానికి తీరని వ్యథను మిగుల్చుతున్నారన్నారు. ఒత్తిడిని అధిగమించడానికి ఇతర మార్గాలను అన్వేషించాలుగానీ ఆత్మహత్యకు పాల్పడవద్దని సూచించారు. యువతలో గొప్ప శక్తియుక్తులు ఉన్నాయని, వాటిని వినియోగించుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ టి.భాగ్యకుమార్, ఎన్ఎస్ఎస్ యూనిట్ పీవో వీఎస్‌రావు స్వాగతం పలకగా, మరో పీవో ఎన్.సాంబశివరావు వందన సమర్పణ చేశారు.



మాట్లాడుతున్న డాక్టర్ ఆర్కే అయోధ్య,


హాజరైన విద్యార్థులు